తిరుమలాయపాలెం : చంద్రుతండాలో నామా గెలుపునకు ప్రచారం నిర్వహిస్తున్న సేవాలాల్ సేనా నాయకులు

పార్లమెంట్ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ఓటర్లకు వివరిస్తూ నామాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. - నమస్తే నెట్‌వర్క్

గడప గడపకూ గులాబీ దండు

ఖమ్మం రూరల్, మే 9 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండలంలో గులాబీ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. గతంలో ఎంపీగా నామా నాగేశ్వరరావు సాధించిన అనేక విజయాలను ప్రజలకు గుర్తు చేస్తున్నారు. ఒకవైపు గ్రామ కమిటీ బాధ్యులు ఇంటింటి ప్రచారం చేస్తుండగా, మరోవైపు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ మాజీ ఎమ్మెల్యే కందాళతో కలిసి ముమ్మర ప్రచారం చేస్తున్నారు. నామాకు మండలంలో భారీ మెజార్టీ సాధించే దిశగా పార్టీ నాయకులు గూడ సంజీవరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, అక్కినపల్లి వెంకన్న, ముత్యం క్రిష్ణారావు, ఇతర పార్టీ నాయకులతో కలిసి బూత్‌ల వారీగా సమీక్షలు చేస్తున్నారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, మే 9 : నామా గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుంటుపల్లి గోపవరం, భీమవరం ఎస్సీకాలనీ, భీమవరం గ్రామాల్లో మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ, జడ్పీటీసీ శీలం కవిత, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి నామాను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దగోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, సంక్రాంతి కృష్ణారావు, గ్రామశాఖ అధ్యక్షుడు మందడపు సురేశ్, పెనుగొండ రవి, బుల్లబ్బాయి, కోట లోకేశ్‌రావు, మందడపు చినబాబు, కోట రవి, సురేశ్, మంగళపూడి వెంకటేశ్వరరావు, కాళేశ్వరరావు, బొర్రా నరసింహారావు, గద్దల శ్రీనివాస్, సింహాద్రి, వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

సేవాలాల్ సేనా ప్రచారం..

తిరుమలాయపాలెం, మే 9 : బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సంతు సేవాలాల్ సేనా నాయకులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని చంద్రు తండ, మ్రరితండ, గోల్‌తండ, అజ్మీరతండ, పడమటితండలో ఇంటింటా ప్రచారం చేస్తూ నామా నాగేశ్వరరావుకు ఓట్లువేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా భద్రినాయక్, నెహ్రూనాయక్, సింహాద్రినాయక్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

చింతకాని మండలంలో..

చింతకాని, మే 8 : బీఆర్ఎస్ అభ్యర్థి నామా గెలుపు కోరుతూ గురువారం నాగులవంచ, నేరడ, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, సీతంపేట, మత్కేపల్లి నామవరం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గతానికి ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను బేరీజు వేసి వివరిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నామాకు రెండు లక్షల మెజార్టీ తథ్యమని, ఖమ్మం ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాల వైపే మొగ్గు చూపుతారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామశాఖ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుబల్లిలో...

పెనుబల్లి, మే 9: నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మాజీసర్పంచ్ తావునాయక్ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారేపల్లి మండలంలో..

కారేపల్లి, మే 9: మండలంలోని దుబ్బతండాలో నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, మత్రు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రి గెలుపునకు తనయుల ప్రచారం

ముదిగొండ, మే 9 : బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఆయన తనయులు గురువారం ముదిగొండలో ప్రచారం నిర్వహించారు. పృథ్వీ తేజ్, భవ్యతేజ్ నామా తమ్ముడు కుమారుడు సాయిరాం ప్రచారంలో పాల్గొన్నారు. మొదట ట్రాక్టర్ నడుపుతూ వినూత్న ప్రచరం చేశారు. ఈ సందర్భంగా వారిని మండల ప్రజలు గజమాలతో సత్కరించారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ.. నాన్న నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తూ ఉంటారని, ఏ అవకాశం వచ్చినా జిల్లాకు ప్రయోజనం చేకూరుస్తారని అన్నారు. జిల్లా, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో ఆయన గళం వినిపించారన్నారు. సామాన్యులు, రైతులు, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. పెద్దాయన కేసీఆర్ నమ్మకం ఉంచి నామాకు మరోసారి రాష్ట్రం తరుపున అవకాశం ఇచ్చారని, మీరందరూ అండగా ఉండాలని కోరారు. నామాను గెలిపిస్తే మీ తరుపున ఢిల్లీలో కొట్లాడుతారని నాన్ లోకల్ వ్యక్తులను నమ్ముకుంటే ఎన్నికల తరువాత అడ్రస్ ఉండరని అన్నారు. అనంతరం దుకాణాల బజ్జీలు వేసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రాంమూర్తి, మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్, నాయకులు మందరపు ఎర్ర వెంకన్న, బంక మల్లయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో మాట్లాడుతున్న భవ్యతేజ్

ముదిగొండలో బజ్జీలు వేస్తున్న తనయుడు పృథ్వీతేజ్

స్వాతంత్య్ర సమరయోధుడిని కలిసిన నామా

మధిర, మే 9 : బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం స్థానిక నాయకులతో కలిసి పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలుఅపార్ట్‌మెంట్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. టీడీపీ సీనియర్ నాయకులు, స్వాతంత్య్ర సమరయోధుడు గంటి నారాయణ, చలువాది శ్రీనివాసరావు, తెదేపా నేత వంకాయలపాటి నాగేశ్వరరావుల ఇండ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తన గెలుపు ఆవశ్యకతను వారికి వివరించారు. అనంతరం వినాయకుడి గుడిలో పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయనతో పాటూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు, మండల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మత్కేపల్లిలో మాజీసర్పంచ్ కొండలరావు ప్రచారం..

ఖమ్మం రూరల్‌లో...

మధిర : స్వాతంత్య్ర సమరయోధుడిని ఓటు అభ్యర్థిస్తున్న నామా

ఎర్రుపాలెంలో : ఇంటింటి ప్రచారంలో నాయకులు..

కారేపల్లి: ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

పోలింగ్ ప్రక్రియలో చివరి 72 గంటలు కీలకం

స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలి

అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల పరిశీలకులు

మాట్లాడుతున్న అధికారులు

మామిళ్లగూడెం, మే 9: పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో చివరి 72 గంటలు చాలా కీలకమైనవని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ జీ కోల్టే పేర్కొన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్‌లో చేపట్టాల్సిన చర్యల గురించి ఖమ్మం ఐడీవోసీ నుంచి పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్, సీపీ సునీల్‌దత్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రాలతో కలిసి భద్రాద్రి జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఏసీపీలతో గురువారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. పోలింగ్‌కు 48 గంటల ముందు సమయం చాలా కీలకమని అన్నారు. మైకులు, డీజేలు నిషేధించాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ఈ నెల 11న సాయంత్రం 6 గంటలకే ముగించాలని సూచించారు. అయితే ఐదుగురితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసుకోవచ్చుని అన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో జిల్లా వ్యాప్తంగా సీఆర్‌పీసీ 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి 48 గంటల ముందు నుంచి మద్యం షాపులను మూసి వేయాలన్నారు. టీవీల్లో ఇంటర్వ్యూలపై నిషేధం ఉంటుందన్నారు. ప్రింట్ మీడియాలోనూ పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎంసీఎంసీ కమిటీ అనుమతి పొందిన ప్రకటనలను మాత్రమే ప్రచురించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సీపీ సునీల్‌దత్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై దృష్టి పెట్టాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు పెంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, వేణుగోపాల్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇతర అధికారులు మల్కీత్ సింగ్, మనోజ్‌కుమార్, రాజేశ్వరి, గణేశ్, రాజేందర్, మధు పాల్గొన్నారు.

ముదిరాజులతో నాది ఆత్మీయ అనుబంధం

ఖమ్మంలో ముదిరాజుల సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి నామా

కేసీఆర్ పాలనలో ముదిరాజులకు పెద్దపీట: వద్దిరాజు, మధు


ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి నామా, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, మే 9: తన గెలుపు ముదిరాజుల అభ్యున్నతికి మలుపు అవుతుందని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లోనూ తనను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ముదిరాజుల అభివృద్ధికి మరింత కృషిచేస్తానని మాట ఇచ్చారు. కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో నగరంలోని ముదిరాజులతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు హోటల్లో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో నామా మాట్లాడారు. ముదిరాజు, బీసీ సోదరులతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తుచేశారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, జిల్లాకు చెందిన బీసీ బిడ్డ వద్దిరాజు రవిచంద్రను రెండోసారి కూడా రాజ్యసభకు పంపి గౌరవించారని గుర్తుచేశారు.

ముదిరాజులకు పెద్దపీట: వద్దిరాజు

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ముదిరాజు బిడ్డ బండా ప్రకాశ్‌ను శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమించి గౌరవించిన పార్టీ అధినేత కేసీఆర్.. ప్రకాశ్ స్థానంలో తనను రాజ్యసభకు పంపారని గుర్తుచేశారు. అదే రాజ్యసభకు రెండోసారి కూడా కేసీఆర్ తనను పంపారని వివరించారు. అలాగే ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లోనూ చేవెళ్ల స్థానం నుంచి ముదిరాజు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోబోతున్నారని అన్నారు. అందుకని మనమందరమూ శ్రమించి ఖమ్మంలో నామా నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

బీసీల కోసం అనేక పథకాలు: తాతా మధు

ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడుతూ.. బీసీల ఆర్థికాభివృద్ధికి గత ప్రభుత్వంలో కేసీఆర్ అనేక పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. అందుకని బీసీలందరూ ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు అండగా నిలిచి ఖమ్మంలో బీఆర్ఎస్ అభ్యర్థి నామాను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ కిషోర్‌బాబు, పిట్టల నాగేశ్వరరావు, పిట్టల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు తప్పక చేపట్టాలి


పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న షఫీవుల్లా

ఎర్రుపాలెం, మే 9 : గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులను తప్పక చేపట్టాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి అధికారి షఫీవుల్లా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ కోసం ఎంపిక చేసిన భవనాన్ని పరిశీలించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నర్సరీను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకంలో జిల్లాలోని ఎర్రుపాలెం మండలంలో అత్యధిక రోజువారీ సగటు వేతనం రూ.217 కూలీలకు చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని బొల్లెద్దు శిరీష, క్లస్టర్ ఏపీడీ చుంచు శ్రీనివాసరావు, ఎంపీడీవో బీ.సురేందర్, ఎంపీవో జీ.శ్రీలక్ష్మి, ఈజీఎస్ ఏపీవో కే.నాగరాజు, సీఎల్ఆర్‌సీ జీ.గాలయ్య, అనూప్, జక్రియా, ఎస్.వెంకటేష్, టీఏలు, కార్యదర్శులు, ఎఫ్ఏలు, మేట్లు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో...

తిరుమలాయపాలెం, మే 9 : మండల కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని గురువారం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి అధికారి పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలంలోని ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఇక్కడికి తరలించి ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పాత పాఠశాల భవనానికి మరమ్మతులు చేస్తే యూనిట్ ఏర్పాటుకు పనికివస్తుందా లేదా అనేవిషయమై పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శిరీషా, ఎంపీడీవో శేషాద్రి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటపతిరాజు, ఏపీవో నర్సింహారావు పాల్గొన్నారు.

కొణిజర్ల మండలంలో..

కొణిజర్ల, మే 9: మండలంలోని చిన్నగోపతి, పెద్దమునగాల గ్రామాల్లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫీఉల్లా గురువారం పర్యటించారు. ఉపాధి పనులు, చెరువుల పూడికతీత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఆర్ సన్యాసయ్య, అదనపు డీఆర్‌డీవో బీ శిరీష, ఏపీడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **20- మే - 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	సత్తుపల్లి	xxxxxxxxxxxx2787	గుంజ లక్ష్మణరావు	96340	09-డిసెంబర్-23	24.8	22.4
2	సత్తుపల్లి	xxxxxxxxxxxx4737	గుట్ట మనోజ్ కుమార్	65473	28-ఫిబ్రవరి-24	17.9	15.3
3	కొత్తగూడెం	xxxxxxxxxxxx6230	లావుడ్యా కిశోర్ కుమార్	206455.85	01-ఫిబ్రవరి-24	58.6	48.6
4	ఖమ్మం	xxxxxxxxxxx9665	చింతిరాల లక్ష్మీనారాయణ	121186	01-ఫిబ్రవరి-24	30.7	28.5
5	సత్తుపల్లి	xxxxxxxxxxxx9107	జొన్నలగడ్డ కాంతమ్మ	51121	01-ఫిబ్రవరి-24	20	19

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

రేపటి నుంచి 20 వరకు ఏఎంసీకి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, మే 9: ఈ నెల 11 నుంచి 20 వరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నామని, అప్పటి వరకూ మార్కెట్లో క్రయవిక్రయాలు జరగబోవని ఖమ్మం ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11, 12 తేదీల్లో వారాంతపు సెలవువు, 13న ఎన్నికల సెలవు, అనంతరం వారం రోజులపాటు వేసవి సెలవులు ప్రకటించినట్లు వివరించారు. మే 21న తిరిగి మార్కెట్లో క్రయవిక్రయాలు పునఃప్రారంభం అవుతాయని తెలిపారు.

ఎన్నికల విధులు సమర్థంగా నిర్వహించాలి

శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కొండపల్లి శ్రీరామ్

మామిళ్లగూడెం, మే 9: ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ కొండపల్లి శ్రీరామ్ సూచించారు. పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల బృందాలు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ బృందాల అధికారులకు ఐడీవోసీలో గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎక్కడా ఎలాంటి సమస్యలూ రాకుండా డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాల్లో ఆయా ప్రక్రియలు సాఫీగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్‌ను చెక్ లిస్ట్‌తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్‌చార్జి మెటీరియల్, డాక్యుమెంట్లకు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. అధికారులు విజయనిర్మల, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

వైరారూరల్, మే 9: మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన యూత్ సభ్యులు సోషల్ మీడియాలో పేదవారికి సాయం చేద్దాం అనే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి గురువారం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

వైరాటౌన్, మే 9: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యామ్‌బాబు ఆర్థిక సాయంతో వైరాకు చెందిన రాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జీఎంటీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సీ లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

పునీత చిన్నతేరేజమ్మ చర్చి ప్రారంభం

సత్తుపల్లి, మే 9: తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో నిర్మించిన పునీత చిన్న తేరేజమ్మ చర్చిని గురువారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సండ్ర మాట్లాడుతూ చర్చి ప్రారంభోత్సవంలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ఏసు ప్రభు ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, కట్టా అజయ్‌కుమార్, సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, నాయకులు దాసూరావు, శివారెడ్డి, రవి, శ్రీను పాల్గొన్నారు.

భూసారంతోనే అధిక దిగుబడులు : ఏవో

కూసుమంచి, మే 9 : భూమి సారవంతంగా ఉంటే పంటలు బాగా పండుతాయని, అధిక దిగుబడులు వస్తాయని తద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఏవో ఆర్ వాణి రైతులకు సూచించారు. గురువారం మండలంలోని ఈశ్వరమాధారంలో రైతుల భూమల నుంచి మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా రైతులు సాధ్యమైనంత వరకు రసాయన ఎరువులు వాడకుండా పశువుల ఎరువులు, చెరువు మట్టి, గొర్రెల పెంట వంటివి వాడాలని కోరారు. రైతులు భూముల్లో వ్యర్థాలను కాల్చడంతో మిత్ర పురుగులు చనిపోతాయని వాటి వల్ల నష్టం జరుగుతుందన్నారు. వ్యర్థాలను వదిలేస్తే వర్షం పడిన తరువాత కుళ్లి ఎరువుగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

నేడు మండలంలో నామా తనయుడి ప్రచారం

ఎర్రుపాలెం, మే 9 : బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం మండలంలో నామా తనయుడు పృథ్వీ ప్రచారం నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు మండలంలోని జమలాపురంలో ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఆర్ఎంపీ ప్రాక్టీసు కేంద్రాల్లో తనిఖీలు

ఖమ్మం సిటీ, మే 9: నగరంలోని ఆర్ఎంపీ ప్రాక్టీసు కేంద్రాల్లో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. వరంగల్ నుంచి వచ్చిన అధికారులు ఖమ్మం ఐఎంఏ వైద్యుల సహకారంతో ఎన్ఎస్‌టీ రోడ్, సరిత క్లినిక్ సెంటర్, జెండాల సెంటర్ వంటి ప్రాంతాల్లో పర్యటించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా నేరుగా ఆర్ఎంపీ వైద్యులు నడుపుతున్న కేంద్రాలకు వెళ్లారు. ఈ క్రమంలో పలువురి దగ్గర ప్రిస్కిప్షన్లు రాయడం, ఇంజక్షన్లు వేయడం, మందులను రోగులకు వంటివి గమనించారు. అర్హత లేకపోయినా కీలకమైన వైద్య సేవలు ఏ విధంగా అందిస్తున్నారని సదరు ఆర్ఎంపీలను ఆ వైద్యాధికారులు ప్రశ్నించారు. అనంతరం ఎన్ఎస్‌టీ రోడ్‌లో ప్రాక్టీసు నిర్వహిస్తున్న అబ్దుల్ హమీద్ అనే ఆర్ఎంపీ వైద్యుడి నిర్వాకంతో మర్మాంగం వద్ద తీవ్రంగా గాయపడిన బాలుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. అనుభవం, అర్హత లేకుండా ఆర్ఎంపీలు కీలకమైన వైద్యసేవలు అందించడం చట్టరీత్యా నేరమని అన్నారు. కాగా, వైద్యరంగంలో కీలకంగా పనిచేస్తున్న ఆర్ఎంపీల పట్ల అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కోరింది. ఎవరో ఒక్కరు తప్పు చేసినంత మాత్రాన మొత్తం వ్యవస్థనే నిందించడం తగదని అన్నారు.

జూలై 23 నుంచి కేజీఎంసీలో ప్రీ ఫైనల్ పరీక్షలు

ఖమ్మం సిటీ, మే 9: ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు జూలై 23 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ మేరకు ఆ పరీక్షల ఉత్తర్వులను గురువారం విడుదల చేశారు. జూలై 23, 24 తేదీల్లో బయోకెమిస్ట్రీ పేపర్-1, పేపర్-2, అదే నెల 26, 27 తేదీల్లో అనాటమీ పేపర్-1, పేపర్-2, అదే నెల 30, 31 తేదీల్లో ఫిజియాలజీ పేపర్-1, పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. అదేవిధంగా ఆగస్టు 2 నుంచి 6 వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయని తెలిపారు. వీటి కోసం విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు.

ఏఎంసీ ట్రాలీ కార్మికుడు మృతి

ఖమ్మం వ్యవసాయం, మే 9: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ట్రాలీ అసోసియేషన్ కార్మికుడు యల్లం పుల్లయ్య మృతిచెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పుల్లయ్య.. గురువారం ఖమ్మంలోని తన స్వగృహంలో గురువారం మరణించాడు. విషయం తెలుసుకున్న అసోసియేషన్ అధ్యక్షుడు నున్నా మాధవరావు.. వెంటనే పులయ్య స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. అసోసియేషన్ తరపున రూ.10 వేల ఆర్థిక సాయన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. నాయకులు రామిరెడ్డి, కొత్త సైదిరెడ్డి, పాషా, రామకృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616